## విద్యుత్ సరఫరా మెరుగుపర్చండి

మున్సిపల్ చైర్మన్ గిరిబాబు

విశాలాంధ్ర-పలాస : పలాస మున్సిపాలిటీ శివారు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా మెరుగు పర్చాలని పలాస మున్సిపల్ చైర్మన్ గిరిబాబు అన్నారు. శుక్రవారం 24, 31 వార్డుల పరిధి పురుషోత్తపురంలో చైర్మన్ గిరిబాబు ఆధ్వర్యంలో విద్యుత్ స్తంభాలను విద్యుత్ సిబ్బంది మార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందాలంటే ఆ ప్రాంతానికి విద్యుత్ సరఫరా ఉండాలని అన్నారు. ఇప్పు డిప్పుడే అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలకు పూర్తిస్థాయి విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని, దీనికి కావాల్సిన అన్ని నిధులు ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో బడగల బల్లయ్య, లైన్‌మెన్ రాజారావు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగులపై వేధింపులు ఆపాలి

విశాలాంధ్ర-మందస : ఉద్యోగులు, ఉపాధ్యాయులపై ప్రభుత్వం వేధింపులు ఆపాలని సిపిఎం జిల్లా నాయకులు కె.మోహనరావు అన్నారు. శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో మందసలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా వేధిస్తున్నారని, సిపిఎస్ రద్దు చేయాలని అడిగితే కేసులు బనాయించి నిర్బందిస్తున్నారని అన్నారు. ప్రశ్నిస్తే అణిచి వేస్తామని అనుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, సకాలంలో జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్.దిలీప్ కుమార్, ఎస్.ధర్మారావు, డి.భాస్కరరావు, పి.అప్పలస్వామిలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి కొణతాలను గెలిపించండి

విశాలాంధ్ర-రణస్థలం : ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిగా కొణతాల శ్రీనివాస్ కు మార్చి 13వ తేదీన జరగబోయే ఉత్త రాంధ్ర పట్టభద్రుల ఎన్నికల్లో ఓటు వేయాలని, ఎచ్చెర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కొత్తకోట్ల సింహాద్రి నాయుడు అభ్యర్థించారు. ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండల కేంద్రంలో శుక్రవారం పలువురు ఎమ్మెల్సీ ఓటర్లను కలసిన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొణతాల శ్రీనివాస్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి కె. లక్ష్మీ,మీసాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-కొత్తూరు : ఉత్తరాంధ్ర పట్టబద్రుల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన వేపాడ చిరంజీవిని గెలిపించాలని కోరుతూ మండలం మారు మూల గిరిజన గ్రామాలైనా ఆల్తి పంచాయతీకి చెందిన వివిధ గ్రామాల్లో టీడీపీ పాతపట్నం నియోజకవర్గ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ శుక్రవారం ప్రచారం నిర్వహించారు. పట్ట బద్రులైన గిరిజన యువతను, ఉపాధ్యాయులను కలసి వేపాడను గెలిపించాలని కోరారు. బేలెట్ నమూనా పాత్రలను వారికి అందజేశారు. ఈ ప్రచారంలో టీడీపీ యూనిట్ ఇంఛార్జిలు ముఖ్య కార్యకర్తలు నెల్లి అచుతారావు, నూలు వీరభద్ర రావు, పైల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్లీ ప్రభుత్వానికి వత్తాసు పలకండి : ఎంపీపీ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ఫ్రెండ్లీ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతై ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఆదరణ చూపాలని స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. ఆయన శు క్రవారం మండలంలో గల గంగరాం, లఖందిడ్డి, మూలపేట గ్రామాలలో మండల విప్ బొడ్డు అప్పన్నతో కలిసి ఆయన ఎమ్మెల్సీ ఎన్నికల విస్తృత స్థాయి ప్రచారం నిర్వహించారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఆయన కోరారు. అలాగే శ్రీకాకుళం జిల్లా ఎమ్మెల్సీ అభ్యార్ధి నర్తు రామారావుకు మండల ఎంపీటీసీలంతా ఓటు వేయాలని ఆయన సూచించారు. పట్టుభద్రులకు కరపత్రాలు అందజేసి తమ పార్టీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు ఎలా వేయాలని వివరించారు. అలాగే మాసాహెబ్‌పేట పంచాయతీలో రాష్ట్ర కళింగ కర్పోరేషన్ డైరెక్టర్, సర్పంచ్ సంపతిరావు హేమసుందరరాజు మాసాహెబ్‌పేట పంచాయతీలో పట్టుభద్రులకు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. అలాగే ఓటు ఎలా వేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో పేడాడ వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## వేపాడను గెలిపించండి : టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శిరీషా

విశాలాంధ్ర-పలాస : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును పట్టభద్రులు ఓటు వేసి గెలిపించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, పలాస నియోజకవర్గం ఇన్‌చార్జ్ గౌతు శిరీషా అన్నారు. శుక్రవారం పలాస ప్రభుత్వ కళాశాలలో, పలు షాపింగ్ మాల్స్, గృహాలకు వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దిన మేధావి వర్గానికి చెందిన చిరంజీవిరావును పెద్దల సభకు పంపించడం ద్వారా ఉపాధ్యాయుల, విద్యార్థుల హక్కుల గురించి విషయం తెలిసిన వ్యక్తిగా న్యాయం చేకూర్చుతారని అన్నారు. కార్యక్రమంలో విఠల్, గురిటి సూర్యనారాయణ, వజ్జ బాబూరావు, లొడగల కామేష్, నాగరాజు, నవీన్, గాలి క్రిష్ణ, అంబటి కృష్ణమూర్తి, మల్లా శ్రీనివాసరావు, తంగుడు హరిశంకర్, నాబిల్లి శ్రీనివాసరావు, ఆత్మారావు, రామక్రిష్ణ, మోహనరావు, విజయ్‌లు పాల్గొన్నారు.

## మెరుగైన సేవలు అందించాలి

నోడల్ అధికారి వాసుదేవరావు

విశాలాంధ్ర-పోలాకి: ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల ద్వారా మెరుగైన సేవలు అందించాలని గ్రామ వార్డ్ సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ వాసుదేవరావు అన్నారు. శుక్రవారం ప్రియాగ్రహారం సచివాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయాన్ని సందర్శించి సిబ్బంది పనితీరును సంతృప్తి చెందారు. ప్రజలు ఎటువంటి అసౌకర్యాలకు గురికాకుండా చూడాలని కోరారు. సంతృప్తికరమైన సేవల ద్వారా ప్రజల మన్ననలు పొందవచ్చుని చెప్పారు. సేవలు కోసం మెరుగైన పనితీరు మార్చుకోవాలని అన్నారు. మండల పరిషత్ అధికారి ఈశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికే సేవలపట్ల లబ్ధిదారులు సంతృప్తిగా ఉన్నారని అన్నారు. పోలాకి సచివాలయంను సందర్శించి అభివృద్ధి కోసం పలు సూచనలు చేసారు. కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శి గాడి వెంకటేష్ వ్యవసాయం సహాయకులు అనిల్ కుమార్ మహిళ పోలీస్ యమున సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికుల పోరాటం... వేతనాల కోసం ఆరాటం

విశాలాంధ్ర-సోంపేట : జిల్లాలోని ప్రతిష్టాత్మకమైన ఉద్దానం మంచినీటి పథకంతో పాటు ఇతర గ్రామీణ మంచినీటి సరఫరా పథకాల కార్మికులు పోరాటం చేస్తున్నా ఫలితం లేకుండా పోతుంది. బతుకు తెరువు కోసం దశాబ్దాలుగా మంచినీటి పథకాల్లో కార్మికులుగా పని చేస్తూ ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంతో ఏళ్ల తరబడి వేతనాలు అందక జిల్లాలోని కార్మికులకు చెందిన వందలాది కుటుంబాలు ఎంతగానో బావురమంటున్నాయి. కార్మికులు తమ వేతనాల కోసం పడుతున్న ఆరాటం అటు అధికారులకు, ఇటు ప్రజాప్రతినిధులకు ఏమాత్రం అర్థం కాని పరిస్థితి నెలకొంది. జిల్లాలోని అనేక మండలాల్లో మంచినీటి పథకాల్లో పంపు ఆపరేటర్లు, వాచ్‌మెన్‌లు, ఇతరత్రా పనుల కోసం నియమించబడిన వందలాది మంది పరిస్థితి వేతనాలు అందక అగమ్య గోచరంగా మారింది. పరిస్థితి ఇప్పటికి మారకపోవడంతో అధికారులు నిర్లక్ష్యం వీడకపోవడంతో కార్మికులంతా ఏకమై గత మూడు నాలుగు రోజులుగా సమ్మె ప్రారంభించిన విషయం విధితమే. సోంపేట, ఇరుగు పొరుగుమండలాల కార్మికులంతా కవిటిలో ప్రతిరోజు ధర్నా చేపడుతూ తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. అయినా సరే ప్రభుత్వంలో చలనం లేకపోవడంతో కార్మికుల సమ్మె కొనసాగుతుండడంతో మంచినీటి పథకాలు మూగబోయాయి. గ్రామాలకు పట్టణాలకు కొద్దిరోజులుగా మంచినీటి సరఫరా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మంచినీటి కొరతతో గ్రామాలు పట్టణాల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. ఈ పరిస్థితుల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఇచ్ఛాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిరియా సాయిరాజ్ శుక్రవారం కవిటిలో ధర్నా వద్దకు వెళ్లి జిల్లా అధికారులతో మాట్లాడి త్వరలో వేతనాలు చెల్లించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమ్మె విరమించి తాగునీటి సరఫరా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. సాయిరాజ్ హామీ ఎంత వరకు నెరవేరుతుందో వేచి చూడాల్సి ఉంది.

## బార్ అధ్యక్షులుగా విజయలక్ష్మి నామినేషన్

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఆమదాలవలస బార్ అసోసియేషన్ 2023 24 సంబంధించి కార్యవర్గ ఎన్నికలకు నామినేషన్ కనితి విజయలక్ష్మి అధ్యక్ష స్థానానికి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. కార్యదర్శిగా అల్లాడ విజయ్ కుమార్, ఉపాధ్యక్షునిగా డోల రమణమూర్తి నామినేషన్లు అందించారు. ఆమదాలవలస భారీ అసోసియేషన్ సభ్యులు తీర్మానం మేరకు శుక్ర, శనివారాల్లో నామినేషన్లు స్వీకరిస్తారు. 14వ తేదీన నామినేషన్లు ధ్రువీకరణ చేస్తారు. ఈ నెల 25న బార్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నికల అధికారిగా సాదు ధనుంజయ రావు వ్యవహరిస్తున్నారు. సీనియర్ లాయర్లు, జూనియర్ లాయర్లు నామినేషన్ వద్ద ఉన్నారు.

## గర్భస్త లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

విశాలాంధ్ర-జలుమూరు : గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం 2004 ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని దానికి ఐదు లక్షల జరిమానా/రెండు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తారని జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చల్ల వంశీకృష్ణ తెలిపారు. శు క్రవారం జలుమూరులో వైద్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలతో పీసీపీఎన్ యాక్ట్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సిహెచ్ పద్మావతి, హెచ్ఎస్ చిన్నరాజులు, అల్లు చినబాబు, రాజారావు పాల్గొన్నారు.

## చాపకింద నీరు 'దుప్పల' ప్రచారం తీరు!

కలసివస్తున్న సామాజిక శక్తి

విశాలాంధ్ర-శ్రీకాకుళం : ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం నుంచి శాసనమండలికి 37 మంది పోటీ పడుతున్నారు. వైకాపా, టిడిపి, పిడిఎఫ్ అభ్యర్థుల మధ్య ప్రధాన పోటీ వుంటుందని చాలామంది అంచనా వేస్తున్నారు. సిటింగ్ ఎంఎల్సీ స్థానం బిజెపి చేజారడం ఖాయమంటున్నారు. తిరిగి పోటీచేస్తున్న మాధవ్‌పై బిజెపిలోనే అసంతృప్తి ఉన్నట్లు తెలుస్తుంది. బిజెపికి రాజీనామా చేసినా, ఇండిపెండెంట్ అభ్యర్థి దుప్పల రవీంద్రబాబును బహిష్కరించినట్లు, ఆపార్టీ నాయకత్వం ప్రకటించడం ఒకవిధంగా అతనికి మంచే జరిగినట్టుగా కొందరు భావిస్తున్నారు. ఆ ప్రకటన తరువాత ఎవరీ దుప్పల? అనే చర్చ ఇతర జిల్లాలలో ప్రారంభమయింది. బిజెపిలో తిరుగుబాటును కూడా అందరిలో ఆసక్తి రేపింది. ఉత్తరాంధ్రలో విస్తరించి వున్న కాళింగ సామాజికవర్గం ప్రస్తుతం ఆయన గురించి ఆలోచించే స్థితికి బిజేపి నాయకత్వమే తెచ్చింది. శ్రీకాకుళం జిల్లాలో అత్యధికంగా గ్రాడ్యుయేట్స్ ఈ సామాజిక వర్గం వారేనని ఒక అంచనా! ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎక్కువగా ఉన్నారు. బీసీ-ఎ రిజర్వేషనే దీనికి కారణం. విజయనగరం సిటీ, పరిసరాలలో ఈ సామాజిక వర్గం గణనీయంగానే వుంది. విశాఖ మహా నగరంలో స్థిరపడినవారి సంఖ్య కూడా ఎక్కువే! ఆంధ్రా యూనివర్సిటీలోనే బి.ఇ, ఎంబిఎ చదవడం వలన రవీంద్రబాబుకు మద్దతుగా ఆయన సహచరులు రంగంలో దిగినట్టు సమాచారం. ఇటీవల స్టీల్‌ప్లాంట్ దగ్గర రెండు సమావేశాలు జరిగాయి. సామాజిక వర్గం అధికంగా ఉన్న, మాధవధార, ఆరిలోవ ప్రాంతల్లోనూ దుప్పల కు సానుకూల స్పందన వచ్చినట్లు సమాచారం. విశాఖలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను కలసి అభ్యర్థించారు. ఇక, శ్రీకాకుళం జిల్లాలో అతనికి బలమైన బంధువర్గం వుంది. అతని తండ్రి దివంగత కృష్ణమూర్తి (డికె) వామపక్షవాదిగా, నక్సలైట్ ఉద్యమంలో ఆరేళ్ల జైలు శిక్ష అనుభవించిన నాయకునిగా, సీనియర్ జర్నలిస్టుగా చాలామందికి తెలుసు. సామాజిక వర్గం కోసం కొన్నేళ్ల క్రితం ఉధృతమైన జరిగిన ఉద్యమానికి ఆయనే నాయకత్వం వహించారు. బిజెపితో రాజకీయాలు ప్రారంభించి, ఒకసారి ఎంపి అభ్యర్థిగా పోటీచేసిన అనుభవం వుంది. ప్రధాన పార్టీలు రాజకీయ రంగూ, హంగులతో ప్రచారం చేస్తున్నాయి. ఈ ఎన్నికల్లో పార్టీ గుర్తు వుండదు. టిడిపి, వైకాపా రాజకీయ ప్రచారంవల్ల వారి సానుభూతిపరులే గందరగోళపడే అవకాశం వుంది. పిడిఎఫ్ అభ్యర్థి పూర్తిగా సిపిఎం కాడర్ పైనే ఆధారపడ్డారు. ఇతర వామపక్షాలను వారు పట్టించుకోకపోవడం విమర్శలకు దారితీస్తుంది. కాంగ్రెస్, జనసేనలకు అభ్యర్థులు లేరు. దుప్పల రవీంద్రబాబు తప్ప, మిగిలిన ఇండిపెండెంట్‌ల ఆచూకీ లేదు. హడావుడి లేకపోయినా, ముఖ్యమైన ఓటర్ల సమూహాలపైనే దుప్పల దృష్టి సారించారు. విజయావకాశాలను పక్కన పెడితే, ఇతని వల్ల నష్టపోయేది ఎవరన్నది? కొద్ది రోజుల్లో తేలిపోతుంది.

## సీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలి

- ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి
- సీపీఐ, సీపీఎం నాయకుల డిమాండ్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : సిపిఎస్ రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, కె లోకనాథం, సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సీపీఐ జిల్లా నాయకులు చాపర వెంకటరమణలు డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులపై ప్రభుత్వ వేధింపులు మానుకోవా లని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని, సకాలంలో జీతాలు చెల్లించా లని కోరుతూ సిపిఎం, సిపిఐల ఆధ్వర్యంలో అంబేద్కర్ జంక్షన్ వద్ద శు క్రవారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులపై రాష్ట్ర ప్రభుత్వం కక్షసాధింపు ధోరణితో వ్యవహరించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. 2019 ఎన్నికలకు ముందు పాదయాత్ర సందర్భంగా అధికారంలోకి వచ్చిన వారం రోజులలోపు సిపిఎస్ రద్దు చేస్తానని సిఎం జగన్ హామీ ఇచ్చారని తెలిపారు. పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీని అమలు చేయకపోగా గత సంవత్సర కాలంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీతాలు సకాలంలో చెల్లించకుండా తీవ్ర ఇబ్బందు లకు గురి చేస్తున్నారని విమర్శించారు. డిఎలు చెల్లించడం లేదని, డిఎ బకాయిల ఊసెత్తడం లేదని అన్నారు. ఆఖరికి వారి ఖాతాల్లో నిలువ ఉన్న సొమ్ము నుండి పెట్టుకునే లోన్లు కూడా సుమారు 3 వేల కోట్ల రూపాయలు గత రెండు సంవత్సరాలుగా చెల్లించకుండా ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. సిపిఎస్ రద్దు కోసం పోరాడుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులపై తీవ్ర నిర్బంధాన్ని, అణచివేతను ఉపయోగిస్తూ అరెస్టులు, షోకాజ్ నోటీసులతో నిరంతరం బెదిరింపులకు పాల్పడడం దుర్మార్గమన్నారు. ఉపాధ్యాయ సంఘాల నాయ కులు ఎమ్మెల్సీ ఎన్నికలలో పాల్గొన్నారని షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నారని, ఎస్‌సిఆర్‌టి డైరెక్టరుగా ఉన్న ప్రతాపరెడ్డి కడప ఆర్‌జెడి సహా కొందరు ఉన్నతాధికారులు ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడుతుంటే కట్టడి చేయలేని ప్రభుత్వం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో ఉపాధ్యాయులను పాల్గొనకూడదని ఆదేశించ డం గర్హనీయమని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చలకు పిలిచి మాట్లాడి సమస్యలను పరిష్కారం చేయాల్సిన ప్రభుత్వం భయపెట్టి నిర్బంధాన్ని ప్రయోగించడం సరికాదని అన్నారు. పాఠశాలల పర్యవేక్షణ పేరుతో విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులను మానసికంగా వేధింపులు గురి చేస్తుంటే విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా వస్తుందో ప్రభుత్వమే సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన కక్ష సాధింపు ధోరణిని విడనాడి సిపిఎస్ రద్దుతో సహా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలన్నింటిని తక్షణం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయు లను మానసిక వేధింపులకు గురి చేయటాన్ని తక్షణం ఆపాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయు లపై ప్రభుత్వ వేధింపులు మానుకోవా లని, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు చేస్తున్న ఆందోళనకు మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు బి కృష్ణమూర్తి జి సింహాచలం, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాసరావు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కే నాగమణి, తిరుపతిరావు, పి.తేజేశ్వరరావు, నాయకులు ఏ సత్యం, ఎం ఆదినారాయణమూర్తి, శ్రీదేవి పాణిగ్రాహి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర-ఒరిస్సా బోర్డర్ ప్రాంతంలో నిత్యం నిఘా : ఎస్ఐ కామేశ్వరరావు

విశాలాంధ్ర-పాతపట్నం : ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ సరిహద్దు ప్రాంతంలో ప్రతి వాహనాలను తనిఖీ చేయడం జరుగుతుందని, మార్చి 13వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బోర్డర్ ఏరియా చెక్ పోస్ట్ దగ్గర నిరంతరం వాహన తనిఖీలు చేస్తామని జిల్లా ఎస్పీ ఆదేశాలు ప్రకారం నిత్యం తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎస్ఐ ఎన్ కామేశ్వరరావు తెలిపారు. ఈ సరిహద్దు ప్రాంతం ద్వారా మద్యం, మారక ద్రవ్యాలు సరఫరా కాకుండా నిరంతరం నిఘా ఉంచామని అలాగే ద్విచక్ర వాహనాల తో త్రిబుల్ రైడ్, రేష్ డ్రైవింగ్ చేసేవాళ్ళను పట్టుకుంటామని వాహనదారులు ప్రతి ఒక్కరు లైసెన్స్ తప్పనిసరి గా కలిగి ఉండాలని, తల్లిదండ్రులు కూడా చిన్నారులకు ద్విచక్రవాహనాలు ఇవ్వొద్దని దానివల్ల జరగరాని నష్టం జరిగితే ఆ తర్వాత బాధపడినా ఉపయోగం ఉండదని అన్నారు. ఆటో డ్రైవర్లు తమ వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ఆటో ఫిట్నెస్ డ్రైవింగ్ లైసెన్సు ఇన్సూరెన్స్ తప్పనిసరి గా కలిగి ఉండాలని డ్రైవర్ ముందు సీట్లో ప్రయాణికులను ఎవరిని కూర్చోపెట్టొద్దని తెలియజేశారు. ఆటోలో స్టీరియో బాక్సులు పెట్టొద్దని ఏ ఆటోలో అయినా స్టీరియో బాక్సులు ఉన్నట్టయితే నిబంధనలను అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని జరిమానా విధిస్తామని, మద్యం రవాణా చేసిన వారిపై కేసులు కూడా పెడుతున్నామని పత్రికా సోదరులకు మద్యం మారకద్రవ్యాల సరఫరా విషయంలో మీకు ఎటువంటి సమాచారం ఉన్న మాకు తెలియజేయాలని అన్నారు. అలాగే ఒరిస్సా నుంచి ఐరన్ సిమెంట్ తీసుకువచ్చే వాహనదారులు తమ దగ్గర సరైన పత్రాలు ఉండాలని జీఎస్టీ బిల్లు కలిగి ఉండాలని లేని వారిపై వాహనాలను ఆపి వారిపై కేసు నమోదు చేస్తామని తెలియజేశారు.

## సమాన పనికి సమాన వేతనం : డ్వామా పీడీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : సమాన పనికి సమాన వేతనం ఉపాధి హామీ పథకం ప్రత్యేకతని జిల్లా నేటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జివి చిట్టి రాజు అన్నారు. శుక్రవారం రూరల్ మండలం తండ్యాంవలస, సిలంగం సింగువలస పంచాయతీల పరిధిలో చెరువు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, సాధారణంగా బయటపనులకు వెళ్లినట్లయితే మగవారికి, ఆడవారికి కూలిలో తేడా ఉంటుందని, అదే ఉపాధి హామీ పథకంలో మాత్రం మహిళలకు, పురుషులకు సమాన వేతనం ఇవ్వడం జరుగు తుందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా స్థానికంగానే ఉపాధి పొందుతూ మీ గ్రామాల్లో సుస్థిర వనరుల ఏర్పాటు చేసుకునే అవకాశం మీకు కలిగిందన్నారు. వ్యవసాయ ఆయకట్టు స్థిరీకరణ, చెరువుల్లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా ఆహార ఉత్పత్తులు పెరగడం, భూగర్భ జలమట్టం పెంపొందడం వంటివి జరుగుతాయని, ఫలితంగా జీవన ప్రమాణాలు మరింతగా అభివృద్ధి చెందుతాయి అన్నారు. రెండు పూటలా పనిచేయడం ద్వారా గరిష్ట వేతనాన్ని పొందాలని, 100 రోజుల పని దినాలను జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధి పథకం తల్లి వంటిదనీ, గ్రామీణ ప్రజలకు ఆర్థిక భరోసాను ఇస్తుందన్నారు. కనీసం 6 గంటల పాటు పని ప్రదేశంలో పనులు చేయాలని కూలీలకు హితువు పలికారు. సిబ్బంది మీకు అవసరమైన సాంకేతిక సలహాలు ఇవ్వడంతో పాటు, సమస్యలు ఉన్నట్లయితే సత్వరమే పరిష్కరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిడి అంట జేఈ పి బాలముకుంద బాబు, టెక్నికల్ అసిస్టెంట్ రవి, ఇతర ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : జెడ్పీటీసీ

విశాలాంధ్ర-సోంపేట : పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అమలుచేస్తున్న గోరుముద్ద పథకం ద్వారా నాణ్యమైన భోజనం ప్రతిరోజూ అందించాలని జెడ్పీటిసి తడక యశోద పేర్కొన్నారు. ఈ మండలం మాకన్నపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వైకాపా మండల కన్వీనర్ తడక జోగారావుతో కలిసి శుక్రవారం పరిశీలించారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనం పనితీరునుపరిశీలించి వంట నిర్వాహకులకు తగు సూచనలు చేశారు. నాణ్యతలో రాజీ పడవద్దని అన్నారు.

## దంతలో మా నమ్మకం నువ్వే జగన్ : ఎమ్మెల్సీ దువ్వాడ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలం దంత సచివాలయ పరిధిలో మా నమ్మకం నువ్వేజగన్ అన్న కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ, టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ దువ్వాడ శ్రీనివాస్ శుక్రవారం సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారదులతో మా నమ్మకం నువ్వేజగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలులో పార్టీ తరపున ప్రజలకు సేవలందించడానికి సచివాలయ కన్వీనర్లు, గృహసారధుల వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. కుల, మతాలకు పార్టీలకు అతీతంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలను కోరారు. నూతనంగా నియమించబడిన సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు విధివిధానాలపై అవగాహన కల్పించారు. అలాగే గ్రామంలో పర్యటించి వృద్ధులతో, యువతతో జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన గూర్చి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వస్తున్న పట్టుభద్రుల ఎన్నికలో వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టెక్కలి జడ్పీటీసీ దువ్వాడ వాణి, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, సచివాలయ కన్వినర్ల ఇన్‌చార్జ్ గద్దవలస నాగభూషణరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దుక్కరోజారామక్రిష్ణ, బోయిన నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు, మండల విఫ్ బొడ్డు అప్పన్న, స్థానిక సర్పంచ్ గొండు చాందని, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## సరుబుజ్జిలిలో చీకటి ప్రచారం

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : మండలంలో కొందరు బడానేతలు మూడో మనిషికి తెలియకుండా చీకటి ప్రచారాలు చేస్తున్నారని స్థానికులు తెలిపారు. ఎమ్మెల్సీ అంటే, మనీ లాండరింగ్ అండ్ కలక్షన్, మనీ లేవరేజ్ అండ్ కలెక్షన్ లా నాయుకులు మార్చుతున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. స్థానికులు తెలిపిన విషయాలును బట్టి రాత్రులు ప్రచారాలు చేస్తూ నగదు పంపిణీలు చేస్తున్నట్లు తెలిపారు. అయితే ఓటర్లు విద్యావంతులు అవటం వలన ప్రలోభాలకు లోనవ్వకుండా తిరస్కరిస్తున్నారని తెలిపారు. అయితే ఎంతకాలం ఇలా ఆపగలరని, అధికారులే నిఘా ఉంచాలని, ప్రతిష్టాత్మకమైన పట్టభద్రుల ఎన్నికలు అప్రదిష్టపాలు చేయకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## గ్రామీణ మంచినీటి కార్మికుల నిరవధిక సమ్మెకు మద్దతుగా జనసేన

విశాలాంధ్ర-కవిటి : గత 27 నెలలుగా గ్రామీణ మంచినీటి కార్మికులకు జీతాలు చెల్లించకపోవడం హేయమైన చర్యని ఇచ్ఛాపురం నియోజకవర్గం జనసేన ఇన్చార్జి దాసరి రాజు, జనసేన పార్టీ ఇచ్ఛాపురం నియోజకవర్గం నాయకులు లోల్ల రాజేష్ అన్నారు. ఈ మేరకు శు క్రవారం మండల కేంద్రమైన కవిటి కృష్ణ మందిరం దరిలో గల గ్రామీణ మంచినీటి పథకం పంప్ హౌస్ వద్ద గ్రామీణ మంచినీటి కార్మికులు చేపడుతున్న నిరవధిక సమ్మె కు జనసేన పార్టీ తరపున లొల రాజేష్, దాసరి రాజు మద్దతు పలికారు. ఈ సందర్భంగా దాసరి రాజు, జనసేన పార్టీ ఇచ్ఛాపురం నియోజకవర్గం నాయకులు లోల్ల రాజేష్ మాట్లాడుతూ గ్రామీణ మంచినీటి కార్మికులు నిరవధిక సమ్మెతో గత ఐదు రోజులుగా ఉద్దాన ప్రాంతంలో ఉద్దాన మంచినీటి పథకం కుళాయి ద్వారా నీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు చాలా ఇబ్బందికి గురవుతున్నారని అన్నారు. దీనికి గల కారణాన్ని ఆరా తీయగా ఉద్దానం పథకం తాగునీటి సిబ్బంది కి గత 27 నెలలుగా వారి వేతనాలు చెల్లించకపోవడం వలన సమ్మె చేపట్టారని తెలుసుకొని సమ్మెకు జనసేన పార్టీ తరఫున మద్దతు తెలిపే మని అన్నారు. జడ్పీ నిధులు ఇప్పటివరకు విడుదల చేయకపోవడంతో నిరుపేద ప్రజలు మంచి నీటికోసం తీవ్ర అవస్థలు పడుతున్నారనీ వెంటనే ఈ మంచినీటి సమస్యను పరిష్కరించకుంటే జనసేన పార్టీ తరపున ప్రజలు మద్దతుతో జనసేన ధర్నాకు దిగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఇచ్ఛాపురం మున్సిపాలిటీ 10వ వార్డు ఇంచార్జ్ రోకళ్ళ భాస్కర్,అంగ సురేష్, గుల్ల కుర్మారావు,బడగల రామకృష్ణ, బడే రాజు,శ్యామ్,ధనంజయం తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో విధులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : ఏపీ జేఏసీ అమరావతి కార్యచరణ లో భాగంగా ఈరోజు తహసీల్దార్ వారి కార్యాలయం ఉద్యోగులు నల్ల బ్యాడ్జి లతో విధులకు హాజరై, భోజన విరామ సమయంలో వారి నిరసనను కార్యాలయం వద్ద తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, రెవెన్యూ సర్వీసులు సంఘము జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. వెంకటరావు, జిల్లా కార్యదర్శి బి.వి.వి.యెన్. రాజు, శ్రీకాకుళం డివిజన్ కార్యదర్శి డి. ప్రకాశరావు, గణాంకాల శాఖా సంఘము జిల్లా అధ్యక్షులు బి.సుధాకర్ ఇతర కార్యాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## బోరుభద్రలో టిడిపి ప్రచారం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం బోరుభద్ర గ్రామంలో శుక్రవారం తెలుగుదేశం నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మద్దతుదారుడైన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ (ఏకానమీ) వేపాడ చిరంజీవి రావును గెలిపించాలంటూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ వాటర్లను కలిసి, మొదటి ప్రాధాన్యత ఓటుగా వ్యాపాడ చిరంజీవిరావు కు కేటాయించిన గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, కింజరాపు యువదళం పాల్గొన్నారు.

## తాడివలస పాఠశాలకు రూ. 75 వేలు విలువచేసే ఫర్నిచర్ వితరణ

విశాలాంధ్ర-పొందూరు : మండలం తాడివలస గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐలు తమ్మినైన అప్పలనాయుడు, తమ్మినైన వరప్రసాద్లు గ్రామంలోఉన్న జెడ్పీ హైస్కూల్ సుమారు రూ.75 వేలు విలువ చేసే ఫర్నిచర్ను వితరణగా అందించారు. హెచ్ఎం హేమనాచార్యు లకు శుక్రవారం పర్నిచర్ను అందించారు. గ్రామంలో ఉన్న ఇంటిని ప్రభుత్వ అవసరాలకు ఉచితంగా అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. పాఠశాలకు ఎప్పుడు ఏ అవసరం ఉన్నా సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ ఆసుపత్రులకు అన్ని మౌలిక సదుపాయాలకు కృషి చేస్తా

### జిల్లా వైఎస్సార్‌సీపీ డాక్టర్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ వరుణ్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : జిల్లాలో అన్ని ప్రభుత్వ అసుపత్రుల అభివృద్ధితో పాటు అన్ని రకాల వ్యాధులకు పూర్తి స్థాయిలో డాక్టర్ ఉండే విధంగా చర్యలు తీసుకుంటానని జిల్లా వైఎస్సార్‌సీపీ డాక్టర్ సెల్ అధ్యక్షుడు చింతాడ వరణ్ అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక వంశధార విద్య సంస్థలను సందర్శించిగా, సంస్థల ఉపాధ్యాయులు, సిబ్బంది ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ పాఠశాలలో అత్యవసర వైద్య సామాగ్రి కిట్టు ఉంచుకోవాలని, పిల్లలు ఆటలు అడిన సమయంతో చిన్నచిన్న ప్రమాధాలు జరిగినప్పుడు వారికి ఈ కిట్టు ద్వారా ప్రధమ వైద్య సహయం అందించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో వంశధార విద్యా సంస్థల కరస్పాడెంట్ చింతాడ అనిరుద్రుడు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చదువరులు అలోచించాలి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : శాసన మండలిలో ఎటువంటి వ్యక్తులు ఉంటే, ఎవరు ప్రజా గళాన్ని సమర్ధంగా వినిపించి అధికార దుర్వినియోగం కాకుండా కాపడగలరో ఆలోచించి ఓటు వేయాలని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు సత్తిబాబు అన్నారు. శుక్రవారం స్థానికంగా పర్యటించిన ఆయన 2వ వార్డు ఇన్‌ఛార్జి గాలి పాపారావు ఆధ్వర్యంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కాళ్ళ జయదేవ్ సమన్వయంతో పురుషోత్తపురం గ్రామంలో పలువురు పట్టబద్రులైన ఓటర్లను కలిసి తెలుగుదేశం పార్టీ అభ్యర్ధి వేపాడ చిరంజీవికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్ధించారు. ఓటు వినియోగంలో చదువరులు ఖచ్చితంగా ఆలోచించాలని, రాష్ట్ర పరిస్థితులు, రాష్ట్రంలో పేద మధ్య తరగతి సామాన్య ప్రజానికం పడుతున్న అవస్థలు గుర్తెరిగి, రాష్ట్ర పురోభివృద్ధిని కాంక్షించి ఓటు వేయాలని అన్నారు. ప్రతిపక్ష సభ్యులు తక్కువైతే, చట్ట సభలో నియంతృత్వం రాజ్యమేలుతుందని ఫలితంగా వచ్చే నిర్ణయాలో యావత్ రాష్ట్రం సతమతమౌతుందని గమనించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో 1వ ఇన్‌ఛార్జి కాతిల క్రిష్ణ, 3,10 ,22వార్డుల కౌన్సిలర్లు పత్రి తవిటయ్య, ఆశి లీలారాణి, కాళ్ళ దిలీప్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కాళ్ళ ధర్మారావు, నందిక జానకిరావు, కార్యనిర్వాహక కార్యదర్శి బత్తిన క్రిష్ణయ్య, పార్టీ బి.సి సాధికార సమితి కన్వీనర్ కొండా శంకర్, శిష్ఠకరణ విభాగం ప్రతినిధి కోటేశ్వర రావు, రెయ్యి జానకిరావు, దనపాన చిన్నా, గాలి దేవరాజు, ఉలాసి రాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : రాష్ట్రంలో వై.సి.పి అధినేత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పారదర్శకంగా నిర్వహించుకోగల్గుతున్నామని జెడ్పీ ఛెయిర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. ఎమ్మెల్సే ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ ఛెయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, వైస్ ఛెయిర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి తదితరులతో కలిసి న్యాయవాదుల ఓట్లను అభ్యర్ధించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గిన్ని సీతయ్య సమన్వంతో న్యాయవాలను కలుసుకున్న జెడ్పీ ఛెయిర్‌పర్సన్ మాట్లాడుతు సమాజంలో సమస్యల పరిష్కారానికి శ్రమించే న్యాయవాదులు సమాజహితాన్ని దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్సే ఎన్నికల్లో వై.సి.పి అభ్యర్ధి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని కోరారు. తాను తన భర్త నియోజకవర్గ వై.సి.పి ఇన్‌ఛార్జి పిరియా సాయిరాజ్‌లు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందివ్వడం జరుగుతుందని, నియోజకవర్గంలో చేపట్టిన ప్రధాన రోడ్ల నిర్మాణంలో ఇచ్ఛాపురం నుండి పురుషోత్తపురం రోడ్డు నిర్మాణం ప్రధానమైందని తెలిపారు. పార్టీ అధికారంలో ఉందని, అధికార పార్టీకి చెందిన వారిని గెలిపించుకుంటే మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సమర్ధంగా ప్రజల కోసం చేసే వీలు కల్గుతుందని అన్నారు. ఆమెతో పాటు 9వ వార్డు కౌన్సిలర్ బచ్చు జగన్, బలివాడ ప్రకాశరావు పట్నాయిక్, టెంక లోకేశ్వర రావు, నీలాపు డిల్లీ తదితరులు న్యాయవాదుల ఓట్లను అభ్యర్ధించిన వారిలో ఉన్నారు.

## మోనింగి వాని చెరువును పునరుద్దరించండి

విశాలాంధ్ర-హిరమండలం : మండలకేంద్ర మైన హిర మండలం పాత బస్టాండ్ ప్రక్క నే గల మోనింగి వారి చెరువు ను ఉపాధి హామీ పథకం లో భాగంగా మరమ్మత్తులు చేసి వంశధార కుడి కాలువ ద్వారా నీటి ని నింపాలని ఎంపీటీసీ సభ్యులు ఏపివో శ్రీనివాస్ రావు కు తెలియజేశారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయ సమావేశమందరం లో ఎంపీడీఓ బి శ్రీదేవి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ చింతాడ బుడ్డు మాట్లాడుతూ సుబలయ ఆర్ అండ్ ఆర్ గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ లు నిర్మించాలని కోరారు. కొండరాగోలు ఎంపీటీసీ బెవర గంగాధర్ మాట్లాడుతూ హిరమండలం పిహెచ్ సి సిబ్బంది పని తీరు బాగోలేదని వచ్చిన రోగులు పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని సభ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూలుగు మేనకా, ప్రత్యేక ఆహ్వానితులు టి తిరుపతి రావు, జడ్పీటీసీ పొగిరి బుచ్చి బాబు, ఎంపీటీసీ లు బేవర గంగా దర్, మీసాల రజని, తట్ల శంకర్ రావు, లకలపు సావిత్రమ్మ, వి సావిత్రి, ఎస్ శ్రీదేవి, సిహెచ్ బుడ్డు పాల్గొన్నారు. మండల స్థాయి అధికారులు తహసీల్దార్ బి మురళి మోహన్, పి ఆర్ జె ఈ ఈ నర్తు భాస్కర్ రావు, ఈఓపి ఆర్డీ ఎస్ వెంకటేశ్వరరావు, జె ఈ ఈ రామారావు, ఎం ఈఓ రాంబాబు, ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ ఎం రవీంద్ర బాబు, వైద్యాధికారులు ఎ మౌనిక, పరూక్ ఖాన్, పశు వైద్యధికారి జి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నర్తును గెలిపించి సిఎంకు బహుమతివ్వాలి : జెడ్పిటిసి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : వైకాపా మద్దతుదారుడు నర్తు రామారావు ను అత్యధిక మెజార్టీ తో గెలిపించి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి, బహుమతి గా ఇవ్వాలని, సంతబొమ్మాళి జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి అన్నారు. శుక్రవారం సంతబొమ్మాళి మండలం వైస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, ఈ నెల 13 న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో, అందరూ కలిసి పని చేసి, మన మండలం సత్తా చాటాలని కోరారు. సంతబొమ్మాళి మండలం నుండి 20 ఎంపీటీసీ స్థానాలకు 18 గెలుపొందామని, అలాగే జెడ్పిటిసి గా నన్ను ఆదరించారని, టెక్కలి నియోజకవర్గములో 78 ఎంపీటీసీ స్థానాలకు 74 స్థానాలు గెలుపొందామని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నర్తు రామారావు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు శ్రీకాకుళం స్థానిక సంస్థలు ఎన్నికలో మీ యొక్క అమూల్యమైన ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ ప్రతినిది మేరుగ అప్పారావు, వైస్ ఎంపీపీ ప్రతినిది లు, పొందల రామకృష్ణ, వైస్ ఎంపీపీ నక్క భీమరావు, మండల పార్టీ అధ్యక్షుడు కోత సతీష్, ఎంపీటీసీ లు, ,ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎల్‌సి గేటు సమస్య పరిష్కారానికి హామీ

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం రైల్వే లెవల్ క్రాసింగ్ గేట్ వద్ద నిత్యం రద్దీ ఏర్పడుతుందని, పరిసర గ్రామాలకు చెందిన వారు అత్యవసర పరిస్థితుల్లో ఉన్నా గేటు పడిపోతే కనీసం సమయానికి వైద్య సహాయం కూడా పొందలేకపోతున్నారని ఎలియన్స్ క్లబ్ ప్రతినిధులు రైల్వే డి.ఆర్.ఎం.కు నివేదించడంతో ఆయన సానుకూలంగా స్పందించినట్లు క్లబ్ ప్రతినిధులు వెల్లడించారు. శుక్రవారం ఎలియన్స్ క్లబ్ బృంధం మొదట రైల్వే డి.ఆర్.ఎం. రింకేష్‌రాయ్‌ను సంప్రదించి వినతి పత్రం సమర్పించి, రత్తకన్న, తేలుకుంచి, కొళిగాం, మునుబద్ర తదితర గ్రామాలకు చెందిన ప్రజలు, విద్యార్థులు ఎదుర్కొనే ఇబ్బందులు వివరించి పూర్వం అండర్‌పాసెజ్‌గా వినియోగించే స్థలాన్ని మెరుగుపర్చాలని విజ్ఞప్తి చేసారు. సాధ్యమైనంత తొందరగా సమస్యను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇవ్వడంతో పాటు రైల్వే స్వంత నిధులతో ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తామని, అండర్ పాసేజ్ వినియోగంలోకి తెస్తామని, రైల్వే డివిజనల్ ఇంజనీర్‌ను సంప్రదించాలని సూచించడంతో డివిజినల్ ఇంజనీర్ రవికుమార్‌ను కలిసి సమస్యను వివరించడంతో ఆయన కూడా భరోసా ఇవ్వడం జరిగిందని ఎలియన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. బరంపురం వైజాగ్ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ నడిపే వేళ్ళలో మార్పు కోసం కూడా అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో ఏలియన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు జి. ఉమా శంకర్, కోశాధికారి సత్యమయ్య, ఉప కోశాధికారి పి.ఢిల్లీ , డైరెక్టర్ జాదు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.2 లక్షల డ్వాక్రా సొమ్మును ఎగనామం..?

### బ్యాంకుకు నగదు చెల్లించకుండా సభ్యురాలు పరారీ

విశాలాంధ్ర-మందస : ప్రభుత్వ రుణాలు పొంది వాయిదాలు చెల్లించకుండా డ్వాక్రా సొమ్ము స్వాహా చేసిన సంఘటన మందసలో చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మందస గ్రామం కిల్లమ్మవీధికి చెందిన కామేశ్వరి డ్వాక్రా సంఘం సభ్యులు ప్రతి నెల 25వేల రూపాయలు బ్యాంకులకు చెల్లించామని తమ తోటి సభ్యురాలికి అందజేస్తున్నారు. ఈవిధంగా దాదాపు సుమారు 8 నుంచి 10 నెలలు అనగా సుమారు 2 లక్షల రూపాయలు అందజేసినట్లు సమాచారం. సభ్యులందరు రోజు కూలీలు కావడంతో వారి పనుల్లో నిమగ్నమై ఉంటున్నారు. తీరా రుణం పూర్తయిందని భావించి కొత్త రుణం పొందేందుకు రెన్యూవల్ కోసం సభ్యులందరు బ్యాంకుకు వెళ్లగా రుణం చెల్లించ లేదని బ్యాంక్ అధికారులు లెక్కలు చూపడంతో అవాక్కయ్యారు. ఇదిలా ఉండగా సంబంధిత డ్వాక్రా సభ్యురాలు కుటుంబంతో సహా పరారైనట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో మిగిలిన సంఘ సభ్యులు ఆందోళనకు గురవుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. దీనిపై ఏపిఎం ప్రసాదరావును వివరణ కోరగా జరిగిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయాల్సిందిగా కామేశ్వరి సంఘ సభ్యులకు సూచించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా నెలకు రెండుసార్లు డ్వాక్రా సంఘ సమావేశాలు నిర్వహించి లెక్కలు చూడాల్సి ఉండగా 10 నెలలుగా అసలు డ్వాక్రా సొమ్ము బ్యాంకుకు చెల్లిస్తున్నది లేనిది చూడని పరిస్థితి ఉందంటే పిఎఫ్‌లు, వైఎస్ఆర్ క్రాంతి పథం సిబ్బంది అలసత్వం కనిపిస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంఘాలపై పర్యవేక్షణ లోపం కనబడుతోంది. రుణాలు సక్రమంగా నిర్వహించకపోవడమే దీనికి కారణమని పలువురు భావిస్తున్నారు. ఈ సమస్యపై ఉన్నతాధికారులు దృష్టిసారించి పరిష్కరించాలని పలువురు సంఘ సభ్యులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా స్వాహా అయిన 2 లక్షల రూపాయలు గ్రూపులో ఉన్న 10మంది సభ్యులు తలో 20వేల రూపాయలు వేసుకొని ప్రస్తుతం చెల్లించి, రుణాలు రెన్యూవల్ చేసుకోవా ల్సిందిగా సమస్య బయటకు పొక్కకుండా ఉండేందుకు పలువురు సిబ్బంది ప్రయత్నిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్న తాము ఇది వరకే చెల్లించేసిన సొమ్మును మళ్లీ ఎలా చెల్లిస్తామని సంఘ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి జరిగిన సంఘటనకు బాధ్యత ఎవరు వహిస్తారో చూడాల్సి ఉంది.

## వేపాడ గెలుపే ధ్యేయంగా టిడిపి విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-పొందూరు: తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి వ్యాపాడ చిరంజీవి రావు గెలుపే ధ్యేయంగా మండల టిడిపి అధ్యక్షులు చిగిలిపల్లి రామ్మోహనరావు నాయకత్వంలో మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కనీమెట్ట, విఆర్ గూడెం, గార పేట, కింతలి, కొంచాడ గ్రామాల్లో టిడిపి నేతల బృందం సర్కారు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యకలాపాలను ప్రజల ముందుంచి రాష్ట్రంలో నీతివంతమైన పాలనకు టీడీపీయే సారథ్యమని బోధిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో ఆంధ్ర ప్రదేశ్ని అప్పులాంధ్రగా మార్చారని, రాష్ట్రంలో అరాచకం పెట్రేగిపోతుందని, ప్రశ్నించే వాడిపై గొంతు నొక్కే విధంగా ప్రవర్తిస్తున్న పాలకులకుఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా బుద్ధి చెప్పాలనికోరారు. సర్కారు రావణా శు ర రాజ్యానికి అంతం చేసి, చంద్రన్న రామరాజ్యం కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరారు. ఉద్యోగులు, కార్మికుల సమస్యల సాధనకు ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి రావు కి మొదటి ప్రాధాన్యతను ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారంలో కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ అన్నెపు రాము, మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నెంబర్ 4 ఎంపీటీసీప్రతినిధి బాడాన శేషగిరి నాయుడు, సువారి భూషనాయుడు, విఆర్ గూడెం సర్పంచ్ ప్రతినిది మధు, దేశం సీనియర్ నేతలుపేడాడ ధర్మారావు, వాసు బాసు, ఉప సర్పంచ్ గోవిందరావు, కనీ మెట్ట ఎక్స్ సర్పంచ్ అన్నపు శ్రీనివాసరావు, ఎంపీటీసీ కూన కృష్ణమూర్తి, అన్నపు జనార్ధన రావు, రఘుపతి వాసుదేవరావు, అన్నపు మురళి తదితరులు పాల్గొన్నారు.

**టెక్కలి:** ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి డా" వేపాడ చిరంజీవి ని గెలిపించాలని టెక్కలి మండలం చాకిపల్లి లో టెక్కలి టిడిపి మండల అధ్యక్షులు బగాది శేషగిరి రావు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమంతు రామకృష్ణ, మామిడి రాము, కోళ్ల కామేష్,మక్కా శంకర్ రెడ్డి, గుంట్రోతు గణేష్, రాజు, సూర్యనారాయణ,బాబ్జి సాయి,సంపతీ రావు భాస్కర్ రావు, అన్నెపు వాసు, వాకాడ రామారావు, బొల్ల యోగి, వట్టికుల్లా ఢిల్లేశ్వర రావు, బొడ్డేపల్లి షణ్ముఖ రావు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీ అభ్యర్థి సీతంరాజును గెలిపించండి

విశాలాంధ్ర-బూర్జ : ఆమదాలవలస నియోజకవర్గం వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు కోట గోవిందరావు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని సింగన్నపాలెం, ఓవీ పేట, ఉప్పినివలస, వైకుంఠపురం పంచాయతీలలోని పట్టభద్రుల ఓటర్లను కలసి జగన్మోహన్ రెడ్డి బలపరిచిన సీతంరాజు సుధాకర్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వం విద్య కోసం తీసుకువచ్చిన సంస్కరణలు, మన జిల్లాకు జగనన్న చేసిన అభివృద్ధిని వివరించారు. మన ఉత్తరాంధ్ర ప్రాంతానికి ప్రత్యేకించి లబ్ధి చేకూరేవిధంగా మన రాష్ట్రానికి రాజధానిగా విశాఖపట్నాన్ని ప్రకటించి మన ఉత్తరాంధ్ర ప్రాంత యువతకు, ప్రజానీకానికి ఎంతో మేలుచేయడం జరుగుతుందని అన్నారు. రేపు రాజధానిగా విశాఖపట్నం వస్తే మన ఉత్తరాంధ్ర ప్రాంత వాసులకు ఎన్నో ఉపాధి అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. మన జగనన్న సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి సుమారు 2లక్షల ఉద్యోగాలు కల్పించడం వంటి వాటి గురించి వివరించి పదమూడవ తేదీన జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన వైసీపీ పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ కు 1వ ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని గోవిందరావు కోరారు. ఈ ప్రచారంలో ఓటరు పేరు, పోలింగ్ కేంద్రం అడ్రస్, పోలింగ్ బూత్ నంబర్ల వివరాలతో కూడిన కరపత్రాలను ఓటర్లుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**గ్రామాల్లో కోట గోవిందరావు విస్తృత ప్రచారం**

**ఆమదాలవలస :** ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న సీతమ్మరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు అందించాలని కోరుతూ గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. విభాజిత ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు మేధావి వర్గాలకు చెందిన వారిపై ఆధారపడి ఉంటుందని సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులు కోట గోవిందరావు అన్నారు. శుక్ర వారం ఆముదాలవలస నియోజకవర్గంలోని ఉప్పిన వలస, హనుమయ్యపేట, వైకుంటపురం గ్రామాల్లో సీతమ్మ రాజు సుధాకర్ కు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి మొదటి ప్రాధా న్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. అన్ని ప్రాంతాలు సమాన అభివృద్ధి చెందాలంటే సౌమ్యుడు, సేవా తత్పరుడు సీతమ్మ రాజు సుధాకర్ను చట్టసభలకు పంపించాల్సిన అవసరం ఉందని వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా విద్య తో సమాజంలోని అసమానతలను రూపు మాపగలమని విశ్వసించి సీతమ్మ రాజు అభ్యర్థిత్వాన్ని ప్రకటించారన్నారు. అటువంటి మేధావిని మొదటి ప్రాధాన్యత ఓటును అందించి జగన్మోహన్ రెడ్డికి కానుకగా అందించాలని కోరారు. ఆయనతోపాటు యువ నాయకుడు జస్వంత్, నర్సింగరావు, మన్మధరావు, ఆనందరావు, నాయుడు తదితరులు ఉన్నారు.

**సుధాకర్‌ని ఎమ్మెల్సీగా గెలిపించండి.. ఎమ్మెల్యే శాంతి**

**హిరమండలం:** పాతపట్నం నియోజకవర్గ శాసన సభ్యురాలు రెడ్డి శాంతి శుక్రవారం సాయింత్రం హిరమండలం మండలం మర్రిగూడ గిరిజన గ్రామంలో, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి బలపరిచిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ని మొదటి ప్రాధాన్యతా ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లను కోరారు. ఎమ్మెల్యే వెంట పిఎసిఎస్ అధ్యక్షులు ఎవి సురేష్, మండల వైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై చట్టసభల్లో పోరాడుతా అన్నెపు రామకృష్ణ

విశాలాంధ్ర-టెక్కలి : స్థానిక సమస్యలపై అవగాహన కలిగి భారత రాజ్యాంగాన్ని అనుసరించి స్థానిక సమస్యలపై చట్టసభల్లో ప్రస్తావించి న్యాయం చేస్తానని స్థానిక సంస్థల శాసనమండలి ఇండిపెండెంట్ అభ్యర్థి ఆన్నెపు రామకృష్ణ అన్నారు. శుక్రవారం టెక్కలిలో తాజ్ కళ్యాణ మండపంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు పూర్తిగా నశించిపో యాయని ఈ జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల అయిందని కూడా తెలియకుండా అధికార పార్టీ నాయకులు వ్యవహరిస్తున్న తీరు రాజ్యాంగానికి విరుద్ధమన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు అభివృద్ధి పై దృష్టి సారించాలని స్వాతంత్రం వచ్చిన తరువాత డాక్టర్ బాబాసా హెబ్ అంబేద్కర్ ప్రపంచ దేశాలు తిరిగి దేశం అభివృద్ధి చెందడానికి ఏమేమి అవసరమో అన్ని రాజ్యాంగంలో పొందు పరిచారని అటువంటి రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా పాలకులు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. రాజకీయాలకు అతీతంగా జిల్లాలోని ఎంపీటీసీ, జడ్పీటీసీలు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తానని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తూర్పు కాపు సంఘం అధ్యక్షుడు కద్దాల శ్యాంసుందరరావు, కరిమజ్జి మల్లేశ్వరరావు, కోయిలాపు శ్రీనివాసరావు, సీపాన శ్రీనివాసులు, పోతురాజు శ్రీధర్, దాశెట్టి వెంక నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## డిఎల్‌టిసి ఐటిఐలో స్వల్పకాలిక ఉపాధి కోర్సులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ప్రభుత్వ డిఎల్‌టిసి, ఐటిఐలో స్వల్ప కాలిక ఉపాధి కల్పన కోర్సుల్లో చేరేందుకు దరకాస్తులు చేసుకోవాలని సంబంధించిన ఏడి, ప్రిన్సిపాల్ యండ మోహనరావు తెలిపారు. ఈ నెల15లోగా నేరుగా వచ్చి పేర్లు నమోదు చేసుకోవచ్చు నని అన్నారు. మల్టీ స్కిల్స్ టెక్నీషియన్ ఎలక్ట్రికల్, మిగ్గు వెల్డింగ్, సూయింగ్ మిషన్ ఆపరేటర్, ఆడపిల్లలకు( టైలరింగ్ లో శిక్షణ), డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, కంప్యూటర్ కోర్సలకు అవకాశం ఉందని, మూడు నెలల ఉచిత శిక్షణ కొరకు హైస్కూల్, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఐటిఐ డిప్లమో చదువుల మధ్యలో ఆపివేసిన విద్యార్థులు, ఫెయిల్ అయినవారు అర్హులని ఆయన తెలిపారు. వయస్సు 18 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు కలిగి ఉండాలని, మార్కుల జాబితా, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను దరఖాస్తుతో పాటు జత పరచాలని తెలిపారు. మొబైల్ నెంబర్ను ఆధార్ తో అనుసంధానం అయి ఉండాలని, ఉచిత బస్సు సౌకర్యం కల్పించబడుతుందని, పూర్తి వివరాలకు 9885960809, 9505161701, 8919623589 నెంబర్లకు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## కషాయాల తయారీపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-కంచిలి : మండలంలోని గోకర్ణ పురం, నారాయణపురం గ్రామాల్లో శనివారం నిర్వహించిన కార్యక్రమాల్లో రైతులకు కషాయాల తయారీపై అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ అధికారులు యశోద, సత్య నారాయణల సమక్షంలో సర్పంచ్ యారడి ఆనందరావు ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లేడు కషాయం, బ్రహ్మాస్త్రముల తయారిని ప్రత్యక్షంగా రైతులకు వివరించారు. ఈ కషాయాలను పిచికారి చేయడం ద్వారా పంటలకు ఆశించే చీడ, పీడల నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు వ్యవసాయ శాఖ సిబ్బంది శివానంద, లోహిదాసు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## సావిత్రిభాయి వర్ధంతి

విశాలాంధ్ర-సోంపేట : సోంపేటలో జైభీం సేన ఆధ్వర్యంలో ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిభాయి పూలే వర్ధంతి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జైబీం సేన ప్రతినిధులు సిహెచ్.ప్రకాశరావు, జి.శ్రీకాంత్, ఎం.సూర్య నారాయణ, బి.శ్రీనివాస్, టి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదినారాయణను సర్పంచ్ పరామర్శ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలం చీపుర్లపాడు పంచాయతీ దుర్గంపేట గ్రామానికి చెందిన గృహసారది సిదపాన ఆదినారాయణ ఇటీవల ప్రమాధంలో గాయడడంతో ఆయన్ని శుక్రవారం సర్పంచ్ నేతింటి చిన్నమ్మడు అప్పస్వామి, వైఎస్సార్‌సీపీ నాయకుడు నెయ్యిల సురేష్‌లు పరామర్శించారు. అదినారాయణకు మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందజేస్తామని భరోసా ఇచ్చారు. అలాగే ఎలాంటి అవసరం ఉన్న తమకు తెలియజేయాలని సూచించారు.

## తాణేంలో బాల్యవివాహం నిలుపుదల

విశాలాంధ్ర-పొందూరు : మండలం తాణేం గ్రామంలో ఐసీడీఎస్, చైల్డ్ కేర్ అధికారులు శుక్రవారం బాల్యవివాహాన్ని నిలుపుచేయించారు. గ్రామానికి చెందిన బాలికకు శనివారం వివాహం జరగనున్నట్లు చైల్డ్లైర్ అధికారులకు, ఐసీడీఎస్ అధికారులకు సమాచారం రావడంతో అధికారులు గ్రామానికి చేరుకున్నారు. వివాహం జరగాల్సిన బాలిక లోలుగు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నట్లు గుర్తించారు. 18 సంవత్సరాలు నిండకుండా బాలికలకు వివాహం చేస్తే బాలిక తల్లిదండ్రులకు, పెండ్లికుమారుడికి, పెండ్లి -కుమారుడి తల్లిదండ్రులకు శిక్ష తప్పదని హెచ్చరించారు. వివాహం నిలుపు చేస్తున్నట్లు బాలిక తల్లిదండ్రుల నుంచి లిఖితపూర్వకంగా అధికారులు లెటర్ తీసుకున్నారు. గ్రామాని కి వెళ్ళిన అధికారులలో సీడీపీవో పాపినాయుడు. సూపర్వైజర్ శరణ్య, ఐసీపీఎస్ జనార్ధనరావు. చైల్డ్ లైన్ దుర్గ. ఎంఎస్ కె జాహ్నవి. తాణేం కార్యదర్శి, వీఆర్వో తదితరులు ఉన్నారు.

## జోరుగా ఎమ్మెల్సీ ప్రచారం

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : ఎమ్మెల్సీ ఎలక్షన్ సమయం దగ్గర పడటంతో ప్రచారం జోరందుకుంది. మండలంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శివ్వాలా సూర్యనారాయణ ఆధ్వర్యంలో మండలంలోని యరాగం, చిన్నకాగితపల్లి, కొత్తకోట పంచాయతీల పరిధిలోని ఓటర్లను కలిసి టీడీపీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించామని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అంబాలీ రాంబాబు, మండల నాయుకులు, పల్లి సురేష్, గురువు తిరుమల రావు, వాడవలస వెంకటేశం, కూటికుప్పల కోటేశ్వర రావు, యండ రామారావు, కొర్ను సూర్యనారాయణ, తడేల రమణ, సీపాన జనార్ధన రావు, సీపాన కృష్ణ మరియు ఇతర నాయుకులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ కార్యక్రమం పై అవగాహన

విశాలాంధ్ర-జలుమూరు: డా.వంశీకృష్ణ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది మరియు ఆశలకు డివర్మింగ్ పై శిక్షణ ఇచ్చారు. నులిపురుగుల నివారణ తేదీ ఈనెల 14/03/2023 అన్ని పాఠశాలల్లో, అంగనవాడి కేంద్రాలలో వేయడం జరుగుతుందని వంశీకృష్ణ తెలిపారు. హాజరు కాని పిల్లలకు 18 న వేయడం జరుగుందన్నారు. 1 నుంచి 2 సంవత్సరాల పిల్లలకు ఒకటిన్నర మాత్ర, 2 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్ర 400జీఎం ఇవ్వడం జరుగుతందని, తెలిపారు. నులిపురుగులు వ్యాప్తి చెందే విధానం మరియు నిర్మూలన వలన ప్రయోజనాలు వివరించారు.

# ప్లాస్టిక్ నిషేధం ఎక్కడా...?

- ఎన్ని దాడులు చేసినా ప్లాస్టిక్ కవర్లు వాడకం మామూలే
- ప్లాస్టిక్ తయారీ ఆపితేనే సత్ఫలితాలు
- ప్రజల్లో అవగాహన కల్పించడంలో విఫలం
- పేపర్ కవర్లు అధిక ధర అంటున్న వ్యాపారులు

**విశాలాంధ్ర-కోటబొమ్మాళి :** పర్యావరణానికి హానిచేస్తున్న ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నిరోధించడంలో ప్రభుత్వాలు, అధికారులు వైఫల్యం చెందుతున్నారు.. ఓవైపు శాస్త్రవేత్తలు ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నా ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోవడం సరైన చట్టం చేయకపోవడం వలన ప్లాస్టిక్‌నిషేధం అటకెక్కింది.. ప్లాస్టిక్ వల్ల ఎంత ప్రమాదం వాటిల్లుతుందో అవగాహన కల్పించడంలో అధికారులు విఫలయ్యారు.. ప్లాస్టిక్ వాడకం ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో కూడా కనబడుతుంది.. ప్లాస్టిక్ కవర్లు ఉత్పత్తి ఆపితేనే నిషేధంలో సత్ఫలితాలు వస్తాయని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గతంలో పలుమార్లు ప్లాస్టిక్ వాడకంపై దాడులు జరిగినా వాడకం తగ్గడం లేదు. అధికారులు హడావుడి చేసిన కొంతకాలం ప్లాస్టిక్ కవర్లు బ్యాన్ చేసినా తర్వాత మళ్లీ దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లు వినియోగం లోకి వస్తుంది. మరోవైపు పర్యావరణం కాపాడే చెట్లు నరికి వేయడంతో ఇంకా త్వరగా ఓజోన్‌కు పెను ప్రమాదం వాటిల్లే ప్రమాదం ఉందని నిపుణులు వాపోతున్నారు. ప్రభుత్వం మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి అని పలుమార్లు చెబుతున్నా ఆచరణాలు మాత్రం రావడం లేదు. ఎన్నిసార్లు దాడులు దుకాణాలు పై దాడి చేసినా, ప్లాస్టిక్ తయారీ ఫ్యాక్టరీలు ఉన్నంత కాలం ప్లాస్టిక్‌ను అంతమొదించడం అసాధ్యం అని పలువురు వాపోతున్నారు. ప్రజల్లో అవగాహన రాహిత్యంవల్లే ఇంకా ప్లాస్టిక్ వాడకం గ్రామాల్లో సైతం పెరిగింది. ఇకనైనా ప్రభుత్వం ప్లాస్టిక్ వాడకం కలిగే నష్టాలు మొక్కలు పెంచడం వల్ల లాభాల గురించి ఒక మహా ఉద్యమ చేపడితే తప్ప ప్రజలకు అవగాహన రాదని ప్రజా సంఘాల వారు వాదన. ముఖ్యంగా పట్టణాలు, డంపింగ్ యార్డు పేరిట వాడిన చెత్తాచెదారం అంతా ఊరికి సమీప దూరంలో కాలుస్తుండటంతో వెలువడుతున్న కాలుష్యం వల్ల ఇంకా పర్యావరణం దెబ్బతింటుంది. ఏది ఏమైనా ప్లాస్టిక్ తయారీ నిలుపుదల చేస్తే గానీ వాడకం తగ్గుతుందని, లేదా ప్లాస్టిక్ వాడకం పై చట్టం చేస్తే గానీ ప్రజలు ప్లాస్టిక్ జోలికి వెళ్లరని పలు సంఘాల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రతినిధి మృతితో తీవ్ర విషాదంలో సత్రవుపేట

**విశాలాంధ్ర-పోలాకి :** శుభకార్యంనకు వెళ్లి ద్విచక్ర వాహనంతో తిరిగి వస్తుండగా అదుపుతప్పడంతో ప్రమాదానికి గురైన సర్పంచ్ ప్రతినిధి తమ్మినేని వెంకటప్పలనాయుడు మృతి చెందిన విషయం విధితమే . గురువారం నాడు జరిగిన ప్రమాదంతో మృతి చెంది శుక్రవారం దండు లక్ష్మిపురం పంచాయితీ సత్రువుపేటలో అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడు భార్య దండులక్ష్మిపురం పంచాయతీ సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. మృతుడు సంతబొమ్మాలి మండలం మండల సర్వేయర్ గా సేవలందించి పదవి విరమణ పొందారు. జరిగిన స్థానిక ఎన్నికల్లో దండులక్ష్మీపురం పంచాయతీకీ తన భార్య వెంకటరత్నంను తీవ్రమైన పోటీలలో గెలిపించుకున్నారు. మృతుడి కుమారుడు రాజేంద్రప్రసాద్ గత పది సంవత్సరాల క్రితం మరణించారు. కుమారుడు పోలీసు శాఖలో పోలీస్ కానిస్టేబుల్ పరీక్షలలో ఎంపిక కావడం పట్ల అప్పట్లో సంతోషకరమైన వార్త జీర్ణించుకోలేకపోయారు. మృతుడికి కుమార్తె సునీత ఉండగా అల్లుడు మెట్ట హనుమంతరావు అంత్యక్రియలు నిర్వహించారు. వివాదాస్పద రహితుడైన మృతుడు ఇటువంటి ప్రమాద సంఘటన జరగడంతో గ్రామంలో విషాద సాయిలు నెలకొన్నాయి.

**పలువురు పరామర్శ:-** ప్రమాదం జరగడంతో అంత్యక్రియల కార్యక్రమంలో పోలాకి జడ్పిటిసి సభ్యులు ధర్మాన కృష్ణ చైతన్య మండల పరిషత్ ముఖ్య సలహాదారులు ముద్దాడ బైరాగినాయుడు వైయస్సార్సీపి మండల పార్టీ అధ్యక్షులు కనితి కృష్ణారావు ప్రముఖ వైద్యులు బలగ మురళీధర్ మాజీ మండల పరిషత్ అధ్యక్షులు దుంపల భాస్కరరావు పరిషత్తు మాజీ ముఖ్య సలహాదారులు తమ్మినేని భూషణరావు పరిషత్తు ఉపాధ్యక్షులు కలకదండు తాతారావు కనితి సత్తిబాబు బెలమర సర్పంచ్ ప్రతినిధి సింతు రాఘవరావు అభిమానులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిర్దేశిత లక్ష్యాలు పూర్తిచేయండి

**- మెప్మా పి.డి కిరణ్ కుమార్**

**విశాలాంధ్ర-ఆమదాలవలస:** 2022-23 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన ప్రగతి లక్ష్యాలను పూర్తిచేయాలని మెప్మా పి.డి ఎం.కిరణ్ కుమార్ ఆదేశించారు. ఈమేరకు శుక్రవారం మునిసిపల్ కార్యాలయంలో వార్డు సచివాలయం వెల్ఫేర్, ఎమినిటీస్ కార్యదర్శులు, మెప్మా సిబ్బంది, ఆర్పీలతో సమీక్షించారు. ఈ సందర్భంగా పి.డి కిరణ్ కుమార్ మాట్లాడుతూ జగనన్న కాలనీ లే అవుట్ల పురోగతి, జగనన్న తోడు, పి.ఎం.స్వానిధి దశలవారీ మంజూరు, రికవరీ, టిడ్కో రుణాల మంజూరు, పురోగతి తదితర అంశాలపై సమీక్షించారు. సిబ్బంది సేవల నవీకరణ జరగాలంటే నిర్దేశించిన ప్రగతి లక్ష్యాలను సాధించాలని తెలిపారు. వివిధ పథకాలలో లబ్ధిదారులకు నిరంతర అవగాహన కల్పించి ప్రభుత్వ సేవలు పొందేలా చైతన్యం కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏ.ఈ డి.సన్యాసిరావు, బ్యాంకుల సమన్వయకర్త కె.సత్యనారాయణ, మెప్మా జిల్లా సంస్థాగత బలోపేత నిపుణులు ఎస్.వెంకటరావు, జీవ నోపాధుల నిపుణులు డి.కృష్ణారావు, సామాజిక భద్రతా నిపుణులు పి.విజయకుమారి, స్థానిక మెప్మా సిబ్బంది, ఆర్పీలు, వార్డు సచివాలయ వెల్ఫేర్, ఏమినిటీస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# విధిగా రికార్డులు కలిగి ఉండాలి

**విశాలాంధ్ర-కొయ్యూరు :** వాహనదారులంతా విధిగా రికార్డులు కలిగి ఉండాలని కొయ్యూరు మంప ఎస్ఐలు రాజారావు లోకేష్ కుమార్ సూచించారు. కొయ్యూరు సీఐ స్వామినాయుడు ఆధ్వర్యంలో తమ సిబ్బందితో కలిసి ఎస్సైలు స్టేషన్ల ఎదుట విస్తృత వాహన తనిఖీలు చేపట్టారు. వచ్చిపోయే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించడంతోపాటు ఎక్కడ నుండి ఎక్కడికి వెళ్తున్నారు అనే విషయాలపై ఆరా తీశారు. అపరిచిత వ్యక్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐలు వాహనదారులనుద్దేశించి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులంతా విధిగా హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ రికార్డులను కలిగి ఉండాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్ట వ్యతిరేకమని, అలా మైనర్లు వాహనాలు నడిపినా, ప్రమాదాలకు గురిచేసిన మైనర్ల తల్లిదండ్రులు వాహన యజమానులకు భారీగా ఫైన్ విధించడంతోపాటు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. డ్రైవింగ్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్సైలు రాజారావు లోకేష్ కుమార్ పిలుపునిచ్చారు.

# ప్రదాని మోడీ అండతోనే ఆదానీ అక్రమాలు

**బ్యాంకులు ముందు కాంగ్రెస్ ఆందోళన**

**విశాలాంధ్ర-పెందుర్తి :** ప్రధాని మోడీ అండదండలతోనే ప్రముఖ పారిశ్రామికవేత్త ఆదాని అక్రమాలకు పాల్పడ్డారని రాష్ట్ర కాంగ్రెస్ కో ఆప్షన్ మెంబరు, ఉమ్మడి విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షుడు రుత్తల శ్రీరామ మూర్తి ఆరోపించారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు పెందుర్తి స్టేట్ బ్యాంక్ కార్యాలయం ముందు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి. పెందుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ ఆదారి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శ్రీరామ మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని జాతీయ బ్యాంకులలో ఉన్న లక్షల కోట్ల ప్రజాధనాన్ని ఆదాని, రుణాల పేరుతో దోచుకుంటున్నారని, దీన్ని ప్రజలందరూ తిప్పికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. ఇంత జరుగుతున్నా ఎవరు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిరసనలు చేపటిటిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి షేక్ షఫీ వల్లీ, పార్టీ నాయకులు జి. వెంకట రావు, బి ఎస్ నాయుడు, గండి సన్నీబాబు, పరదేశి నాయుడు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల పరిధిలో రెండు రోజులు డ్రై డే

**- కలెక్టర్ సుమిత్ కుమార్**

**విశాలాంధ్ర-పాడేరు :** జిల్లాలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల ఫరిధిలో రెండు రోజుల పాటు డ్రై డేగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేసారు. 13వ తేదీన పోలింగ్ జరగనున్నందున 11వ తేదీ సాయంత్రం 04.00 గంటల నుండి 13వ తేదీ పోలింగ్ ముగిసే వరకు సాయంత్రం 04.00 గంటల వరకు పాడేరు డివిజన్ ఫరిధిలో గల 11 మండలాలలో పోలింగ్ కేంద్రాల ఫరిధిలో 19 రిటైల్ అవుట్ లెట్లు, అరకు మండల ఫరిధిలో గల హరిత వేలీ రిసార్ట్స్, హరిత హిల్ రిసార్ట్స్, అనంతగిరి మండల%శీ% లో హరిత వేలీ రిసార్ట్స్, టైడా జంగిల్ బెల్స్ లో హరిత రిసార్ట్స్ లో గల టిడి-1 లైసెన్స్ షాపులకు ఈ డ్రై డే వర్తిస్తుందని, 11వ తేదీ సాయంత్రం 04.00 గంటల నుండి 13వ తేదీ పోలింగ్ ముగిసే వరకు సాయంత్రం 04.00 గంటల వరకు షాపులు మూసివేయాలని కలెక్టర్ ఉత్తర్వులలో ఆదేశాలు జారీ చేసారు.

# 54వ సిఐఎస్ఎఫ్ రైజింగ్ డే పరేడ్

**విశాలాంధ్ర-విశాలాంధ్ర-బ్యూరో :** 54వ సిఐఎస్ఎఫ్ రైజింగ్ డే ఉత్సవాలను విశాఖపట్నం పోర్టు అధారిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలను కైలాసపురం లోని సిఐఎస్ఎఫ్ న్యూ కాంప్లెక్స్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించారు. సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ విజయ్ కుమార్ రైజింగ్ డే ఏర్పాట్లను పర్యవేక్షించారు. రైజింగ్ దేకు పోర్టు చైర్మన్ కె. రామమోహనరావు, ఐఏఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఐ ఎస్ ఎఫ్ పోర్టు యూనిట్ చైర్మన్‌కు గౌరవ వందనం సమర్పించింది. పరేడ్ గ్రౌండ్ లో నూతనంగా నిర్మించిన క్వార్టర్ గార్డ్ రూంను చైర్మన్ ప్రారంభించారు. చైర్మన్ చేతుల మీదుగా పరేడ్ గ్రౌండ్ లో మొక్కను నాటారు. అనంతరం సిఐఎస్ఎఫ్ సిబ్బందిని ఉద్దేశించి చైర్మన్ ప్రసంగించారు. పరిశ్రమల రక్షణ కోసం సీఐఎస్ఎఫ్ జవాన్లు నిరంతరం పహారా కాస్తూ అద్భుతమైన సేవలను అందిస్తున్నారని ప్రశంసించారు. తమ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జవాన్లకు ఈ సందర్భంగా చైర్మన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దూబె, పోర్టు చీఫ్ విజిలెన్స్ అధికారి పిఎస్ఎల్ స్వామి, సిఐఎస్ఎఫ్ పోర్టు యూనిట్ సీనియర్ కమాండెంట్ విజయ్ కుమార్ , సిఐఎస్ ఎఫ్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూమి రక్షణకు... మల్చింగ్

**విశాలాంధ్ర-ఆమదాలవలస :** మండలం సీపానపేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది విత్తన గుళికలుగా చేసుకున్న విత్తనాలను పంట పొలాల్లో వేసుకున్న తర్వాత మల్చింగ్ చేశారు. ఈ విధంగా పంట వ్యర్థాలతో మల్చింగ్ చేయడం వలన నేలను సారవంతంగా మార్చుకోవచ్చు. భూమిపై పొర ఖాళీగా ఉంచకుండా ఈ విధంగా పలు రకాల విత్తనాలు వేసుకొని మల్చింగ్ చేయడం వలన భూమిలోని జీవన ద్రవ్యం పెంపొంది నేల పంట పెరుగుదలకు అవసరమైన పోషకాల బాండాగారంగా తయారవుతుంది. ప్రకృతి సాగులో పంటలపై మల్చింగ్ అనేది చాలా ముఖ్యమైన అంశం. ఈ విధంగా ప్రకృతి సాగులో 365 రోజులు భూమిపై పంటలు ఉండేలా చేసుకోవచ్చని రైతులకు నక్క చిరంజీవి రావు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సురేష్, మల్లేష్, కృష్ణవేణి, లక్ష్మి, జానకిరామ్ పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

**విశాలాంధ్ర-ఇచ్ఛాపురం :** దేశ భవిష్యత్‌కు యువత చాలా ముఖ్యమని, యువత శ్రమతోనే దేశ ఆర్థిక పురోగతి సాధ్యమని ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ ఎస్.గురుమూర్తి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ రబీన్‌కుమార్ పాఢి ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఫ్యాషన్, సరదాల కోసం ప్రారంభించిన ఖైనీ, గుట్కా, సిగరెట్‌ల వినియోగం దాటి మద్యం, ఇతర మత్తు పదార్థాల వైపు యువత ఆకర్షితమైపోతుండటం విచారకరమని అన్నారు. మత్తు పదార్థాలకు బానిసలై ఆర్థికంగా, సామాజికంగా, వ్యక్తిగతంగా ఇబ్బందులు పడుతున్నారని, అదే క్రమంలో నేరాల్లో చిక్కుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. విద్యార్థి దశలో క్రమశిక్షణా యుతంగా ఉన్నత లక్ష్యాలతో సాధన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామక్రిష్ణ, గణపతి, దుర్యోధన, సంతోష్‌కుమార్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశవాణికి గౌరిశంకర్ రచన

**విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ :** శ్రీరామనవమిని పురస్కరించు కొని గౌరిశంకర్ రచించిన "రామాయణం.. సామాజికత "అనే రచన ఆకాశవాణి, విశాఖపట్నం కేంద్రం ఎంపిక చేసిందని, సోమవారం రికార్డ్ చేసి, శ్రీరామనవమి కి ప్రసారం చేస్తామని ఆకాశవాణి అధికారులు నుంచి సమాచారం అందినదని భమిడిపాటి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రచనలో రామాయణం నాటి సమాజం, ధర్మం నేటికీ ఆచరనీయమనే అంశంను వివరిస్తున్నట్లు అయన ప్రకటనలో తెలిపారు. భమిడిపాటి గాయత్రి కాలేజీ అఫ్ సైన్స్ అండ్ మానేజ్మెంట్ కళాశాలలో తెలుగు విభాగధిపతిగా పనిచేస్తున్నారు. కధారచయత. ఈ సందర్భంగా ఆయనను డాక్టర్ పులఖండం శ్రీనివాసరావు, హాటకేష్, సదాశివుని కృష్ణ, కేశ్వరరావ్, రామాజోగీశ్వర శర్మ, శివరామకృష్ణ, తదితరులు అభినందించారు.

# వాహనాలు వేలం

**విశాలాంధ్ర-అనకాపల్లి బ్యూరో :** 13న ఆన్‌లైన్ ద్వారా పోలీస్ వాహనాల వేలం అనకాపల్లి జిల్లా పోలీసు విభాగానికి చెందిన వివిధ రకాల (HMV/MMV- 8, LMV- 53, MC 28) మొత్తం 89 కాలం చెల్లిన పోలీసు వాహనాలను 15 లాట్లుగా విభజించి, ఈనెల 13న ఆన్ లైన్ ద్వారా వేలం నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ గౌతమి శాలి తెలిపారు.ఆన్ లైన్ పద్ధతి ద్వారా వేలం జరుగుతుందని మధ్యవర్తులు ఎవర్ని సంప్రదించవద్దని తెలిపారు. ఆసక్తి గలవారు https://www. konu-golu.ap.gov.in అనే వెబ్‌సైట్లో బిడ్డింగ్ వేయాల్సిందిగా సూచించారు. ఈ వాహనాలు విశాఖపట్నం, డిటిసి, బక్కనపాలెం లో ఉన్నాయని, ఆసక్తి కలిగినవారు చూసుకోవచ్చున్నారు. ఇతర వివరాలు కొరకు అనకాపల్లి జిల్లా పోలీస్ ఎం.టి.ఓ ఎం.ఆదినారాయణ: మొబైల్ నెంబర్: 94407 96073, 98852 30459లను సంప్రదించాలని కోరారు.

# ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల వరస మరణాలపై స్పందించని ప్రభుత్వం : సీపీఐ

**ఆశ్రమాల్లో హెల్త్ అసిస్టెంట్ నియమించాలి**

**విశాలాంధ్ర-పాడేరు :** కొయ్యూరు మండలం కుమ్మిక ఆశ్రమ బాలికల పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న మాతే సువర్ణ ఉదయం 8 గంటల సమయంలో ఫిట్స్ వచ్చి హాస్టల్ ఆవరణంలోనే కుప్పకూలి మృతిచెందిన సువర్ణ మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పి సత్యనారాయణ, కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో గిరిజన విద్యార్థుల వరస మరణాలు జరుగుతా ఉన్న కనీసం అధికారులు ప్రభుత్వం స్పందించే పరిస్థితి లేదని, ఆశ్రమ పాఠశాలలో హెల్త్ అసిస్టెంట్ నియమించి విద్యార్థుల మరణాలు అరికట్టాలని, ప్రజా సంఘాలు ఉద్యమాలు చేస్తున్నప్పటికీ కనీసం పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమని అన్నారు.ఆశ్రమ హాస్టల్స్‌లో మెరుగైన వైద్యం అందించడంలో పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆశ్రమాల్లో మెడికల్ క్యాంపులు పెట్టాలని, ప్రజాసంఘాలుగా డిమాండ్ చేస్తున్నప్పటికీ తూతూ మంత్రంగా మెడికల్ క్యాంపులు నిర్వహించి వదిలేస్తున్నారని అన్నారు. విద్యార్థుల మరణాలు అరికట్టేందుకు శాశ్వత పరిష్కార మార్గం చూపకుండా ప్రభుత్వం, పాడేరు ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ గిరిజన విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, అన్నారు. విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని, తక్షణమే ఆశ్రమ పాఠశాలలో హెల్త్ అసిస్టెంట్ నియమించాలని వారు ప్రకటన డిమాండ్ చేశారు.లేని పక్షంలో సిపిఐ ఆందోళన బాటపటక తప్పదని హెచ్చరించారు.

# పారదర్శకంగా సమగ్ర భూ రీసర్వేకు చర్యలు : తహశీల్దార్

**విశాలాంధ్ర-నాతవరం :** సమగ్ర భూరీసర్వే పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని నాతవరం తహశీల్దార్ పి.కనకారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 38 రెవెన్యూ గ్రామాల్లో డ్రోన్ సర్వే పూర్తి చేశామన్నారు. సరుగుడు రెవెన్యూ గ్యాప్ ఏరియా ప్రాంతం కావడంతో డ్రోన్ సర్వే చేయలేదన్నారు. ఇంత వరకు రీసర్వే పూర్తి చేసిన నాలుగు రెవెన్యూ గ్రామాల్లో రైతులకు పాసు పుస్తకాలు జారీ చేశామన్నారు. మిగతా మూడు గ్రామాల్లో త్వరలో ఇస్తామన్నారు. రీ సర్వే పూర్తి చేసిన గ్రామాల్లో ఏమైనా లోపాలుంటే రైతులు సరి చేసుకోవడానికి ప్రభుత్వం మరలా అవకాశం కల్పించిందన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచారంలో కాంగ్రెస్

**విశాలాంధ్ర-ఆమదాలవలస :** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కొణతల శ్రీనివాస్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్య ధిక మెజార్టీతో గెలిపించ వలసిందిగా కోరుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీకాకుళం జిల్లా వెనుకబడిన కులాల సంక్షేమ సంఘం అధ్యక్షులు శ సనపల అన్నాజీరావు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగినది. ప్రచారంలో బాగంగా శ్రీకాకుళంలో మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెట్ట సత్యనారా యణ, రిటైర్డ్ హెడ్మాస్టర్ చిగులిపల్లి రాంబాబు, చిల్డ్రన్ డాక్టర్ సీపాన రాజేష్, డి.పావని సివిల్ ఇంజనీర్ గోల్డ్మెడలిస్ట్, సీపాన వినోద్ కుమార్ మెకానికల్ ఇంజనీర్, చిగులపల్లి వినోద్, సీపాన సైలజ లాయర్, సీపాన ఉదయ్, పద్మ, గ్రాడ్యుయేషన్ అభ్యర్థులను కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సీరియల్ నెంబర్ 6పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి శ్రీనివాస్‌ని గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సనపల అనిల్ కుమార్,సీపాన శ్యామలరావు, చిగురుపల్లి అప్పారావు, గొలివి రాజారావు,చిగులపల్లి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# అభయ ఆంజనేయ స్వామి వార్షికోత్సవానికి రూ.10వేలు విరాళం

**విశాలాంధ్ర-పాతపట్నం :** నియోజకవర్గం పాతపట్నం మండలం తీమర గ్రామంలో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి పంచమ వార్షికోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు(ఎంజీఆర్) పాల్గొని అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పంచమ వార్షికోత్సవ కార్యక్రమానికి రూ.10వేలు రూపాయలు ఆర్థిక విరాళం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలతో వర్ధిల్లాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ ప్రజలు,ఆలయ కమిటీ సభ్యులు, ఎంజీఆర్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిజియోథెరపీ క్లినిక్‌ను సద్వినియోగం చేసుకోవాలి : డాక్టర్ మురళి

**విశాలాంధ్ర-కోటబొమ్మాళి :** సామాన్య మానవులకు అందుబాటులో ఉండేవిధంగా నరసన్నపేట పల్లిపేట జంక్షన్‌లో నూతనంగా ఏర్పటు చేసిన ఆర్ఎల్ ఫిజియోథెరఫీ క్లీనిక్‌ను నరసన్నపేట, కోటబొమ్మాళి, పోలాకి, సారవకోట మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గుండెవైద్యనిపుణులు బలగ మురళి అన్నారు. ఆయన శుక్రవారం ఆర్ఎల్ ఫిజియోథెరఫీ క్లీనిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి రోజుల్లో మానవులు పక్షపాతం, వెన్నెముక మరియు మెడ నొప్పులు, ఎముకులు, కండరాలు, నరాలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి వారందరికి అందుబాటులో ఉండే విధంగా డాక్టర్ లఖినేని సంధ్యారాణి అత్యాధునిక పరికరాలు సహాయంతో వైద్యం అందించటం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాధి లఖినేని శ్రీనివాస్, సనపల వేణు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి

**విశాలాంధ్ర-పాతపట్నం :** మండలం కేంద్రంలో సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి కార్యక్రమం పాతపట్నం ఎమ్మార్సీలో, పాతపట్నం కు చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా బురగాం సర్పంచ్ బిజిలీ పొల్లాయి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సంఘసంస్కర్తగా, ఉపాధ్యాయునిగా, రచయిత్రిగా సమాజానికి ఎంతో సేవ చేశారని, తన భర్త జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుస్తూ ఆయనతో కలిసి1848 జనవరి 1వ తేదీన పూణేలో మొట్టమొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించారని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమసేనా పండా, బట్ట రవి,పి.మురళీమోహన్,సుభాష్ ప్రధాన్,ప్రహ్లాద్ పొల్లయ్య, సిర్ల జనార్ధనరావు, సూర్యనారాయణ బారికో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈనెల 15తో ముగియనున్న గోవాడ సుగర్స్ క్రషింగ్

**ఎండీ సన్యాసి నాయుడు**

**విశాలాంధ్ర-చోడవరం :** రాష్ట్రంలోని సహకార చక్కెర మిల్లులు అన్నింటిలోను అగ్రగామి సంస్థగా పేరొందిన ది.చోడవరం కో - ఆపరేటివ్ సుగర్స్ (గోవాడ)లో 2022-23 క్రషింగ్ సీజన్‌లో గానుగాటను ఈనెల 15న సి షిఫ్ట్ నుండి నిలిపి వేస్తున్నట్లు ఎం.డి. వి.సన్యాసినాయుడు శుక్రవారం ఓప్రకటనలో తెలిపారు. ఫ్యాక్టరీ సభ్య రైతులు విత్తనమునకు కావలసిన చెరకును మినహాయించుకుని తమ అగ్రిమెంట్ ప్రాప్తికి ఫీల్డ్ మేన్‌ల వద్ద కట్టింగ్ ఆర్డర్లు తీసుకుని, సరఫరా చేయవలసిందిగా కోరారు. 2022 డిసెంబర్ 9 నుండి ప్రారంభం అయిన క్రషింగ్, ఆది నుండి అవాంతరాలతోనే సాగింది. సభ్య రైతులకు, కార్మికులకు పేమెంట్లు సకాలంలో చెల్లించక పోవడంతో ఈ ఏడాది చెరకు సాగు విస్తీర్ణం తగ్గింది. మూలిగే నక్క మీద తాటి పండు పడ్డ చందంగా, విద్యుత్ ఉత్పత్తి చేసే టర్బైన్ లు ఆది నుండి మొరాయించడంతో ఒకటే టర్బైన్‌తో కాలం వెళ్ళదీసారు. రెండవ టర్బైన్ మరమ్మత్తులు కారణంగా కో-జనరేషన్ స్తంభించి, విద్యుత్ అమ్మకాలు లేక లక్షలాది రూపాయలు నష్టమే కాకుండా, టర్బైన్ మరమ్మత్తులకు లక్షల రూపాయలు వెచ్చించారు. ఫలితం శూన్యం కావడంతో చేసేది లేక లక్ష్యానికి చేరుకోలేక గానుగాటను నిలిపివేస్తున్నారనే విమర్శలు వినపడుతున్నాయి.

# మేకలు, పశువులకు గాలి కుంటు వ్యాధి వ్యాక్సిన్

**విశాలాంధ్ర-చోడవరం :** మండలంలోని గోవాడలో గాలి కుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యేదువాక సత్యారావు ప్రారం భించారు. గోవాడ ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ లిఖిత పరిశీలించారు. అనంతరం పాడి రైతులతో పశువైద్యాధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన పశు విజ్ఞాన బడి కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి మాట్లాడారు. జాతీయ పశు వ్యాధి నియంత్రణ కార్యక్రమం కింద రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు చేపట్టిన ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని పాడి రైతులందరూ సద్వినియోగపరచుకొని వారి వద్ద ఉన్న నాలుగు నెలల వయసు దాటిన ప్రతి పాడి పశువు కు టీకాలు ఇవ్వాలని చెప్పారు. అలాగే పశు సంచార ఆరోగ్య సేవలు గురించి వివరించి, రైతులకు అత్యవసరమైనచో 1962 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి తమ పాడిపశువుకు అనారోగ్యమైనచో తెలియజేయాలన్నారు. పశువులకు, మేకలకు స్వచ్ఛందంగా టీకాలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ యేదువాక వెంకట నాగేశ్వరరావు, పి.ఏ.సి.ఎస్. అధ్యక్షుడు బెరా సత్యారావు, పశుసంవర్ధక సహాయకులు పి.దేముడు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ ప్రోసెసింగ్ రంగంలో అపార అవకాశాలు : ఏయూ వీసీ



**విశాలాంధ్ర-విశాఖ సిటీ :** ఫుడ్ ప్రోసెసింగ్ రంగంలో అపార అవకాశాలు ఉన్నాయని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్-ఫెసిలిటేషన్ ఆఫీస్, ఏయూ ఐపిఆర్ చెయిర్, ఏపి చాంబర్స్, టీం ఇండస్ట్రియల్ కన్సల్టెన్సీ సంయుక్తంగా నిర్వహించిన 'ఫుడ్ ప్రోసెసింగ్ ఇండస్ట్రీస్'పై జాతీయ వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. ఫుడ్ ప్రొడక్షన్ రంగంలో నూతన ఆవిష్కరణలు చేపట్టాలన్నారు. డిఎఫ్ఆర్ఎల్, ఏపి ఫుడ్ సొసైటీతో సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. నేడు నూతన ఆలోచలతో వచ్చే యువతకు ఆర్థిక సహకారం అందించడానికి ఆనేక మంది పెట్టుబడిదారులు సిద్దంగా ఉన్నారు. ఆహార ఉత్పత్తి రంగానికి డిమాండ్ పెరుగుతూ వస్తోందన్నారు. ఏయూ పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ ఆహార కొరత లేకుండా వృధా నియంత్రిస్తూ, వ్యవసాయ రంగానికి లాభదాయకంగా ఫుడ్ ప్రోసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటుకావాలన్నారు.ఏపి చాంబర్స్ అధ్యక్షుడు పైడా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ కొత్త ఆలోచనలతో పనిచేసేవారికి వైవిధ్యమైన అవకాశాలు ఉన్నాయన్నారు. నేడు మార్కెటింగ్ సదుపాయాలు, వనరులు పెరిగాయన్నారు. యూబిఐ అధికారి సింహాచలం మాట్లాడుతూ యువత పారిశ్రామికవేత్తలుగా మారాలన్నారు. ఉపాధికోసం ఎదురుచూడకుండా ఉపాధి కల్పించే దిశగా ఆలోచన చేయాలని సూచించారు. నెట్‌వర్కింగ్ నిపుణుడు మిథున్ మాట్లాడుతూ వ్యాపార విస్తరణ, నిర్వహణలో నెట్‌వర్కింగ్ ఎంతో కీలకమన్నారు.శ్రావణ్‌షిప్పింగ్ అధినేత జి.సాంబశివ రావు మాట్లాడుతూ ఉత్తరాంధ్రప్రాంతలో సహజ వనరులు అధికంగా ఉంటాయన్నారు. ఎగుమతులు చేసుకునే స్థాయికి యువతరం ఎదగాలన్నారు. టీం ఇండస్ట్రియల్ కన్సల్టెన్సీ ఎం.డి డి.మధుసూధన రావు మాట్లాడుతూ ఎదగాలనే ఆకాంక్ష నూతన సంస్థల ఏర్పాటుకు నాందిగా నిలుస్తుందన్నారు. వేస్టేజీని నియంత్రించాలని సూచించారు. ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ ఇంచార్జ్ జి.వి.ఆర్ నాయుడు సమావేశానికి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఐపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.